## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:25 | సోమవారం ఆగస్ట్ 18 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి: సీఎం చంద్రబాబు

గ్రూపు తగాదాలు, అంతర్గత విభేదాలతో పార్టీకే నష్టం చేసే చర్యలు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదంటూ అనంతపురం ఘటనపై సీఎం చంద్రబాబు స్పందించారు. చిన్న విమర్శకు సైతం ఆస్కారం ఇచ్చేలా వ్యవహారం కాకూడదంటూ పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

- సమావేశంలో పలువురు టీడీపీ ఎమ్మెల్యేల వల్ల తలెత్తిన వివాదాల గురించి కూడా చంద్రబాబు చర్చించారు.
- ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్, అనంతపురం ఎమ్మెల్యేల వ్యవహారాలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.




- గ్రూపు తగాదాలు, అంతర్గత విభేదాలతో పార్టీకి నష్టం చేసే చర్యలను ఎవరూ చేసినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.
- చిన్నపాటి విమర్శకు సైతం తావిచ్చేలా వ్యవహరించకూడదని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

మిగతాది 2లో

## హక్కులను అడగడంలో తప్పులేదు..
# సాధించకపోతేనే తప్పు



» ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఒక ఆయుధమని, కానీ ఓట్లను తొలగించి దారుణమైన పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.
» పోటీ ప్రపంచంలో తమ వర్గాలు విజయం సాధించాలని, భవిష్యత్ తరాలకు మార్గదర్శకత్వం వహించాలని ఆయన అన్నారు.
» బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు.
» తమ హక్కుల కోసం పోరాడటం తప్పు కాదని, వాటిని సాధించుకోలేకపోవడమే తప్పు అని మంత్రి పొన్నం అన్నారు.

పేజి 2లో

## సీఎం చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు:



» సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన ‘ఊహాజనిత ఫ్యూచర్ సిటీ’కి భవిష్యత్తు లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.
» హైదరాబాద్ ఫార్మాసిటీ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఉపయోగించాలనే రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని ఆయన పేర్కొన్నారు.
» ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ‘ఫ్యూచర్ సిటీ’ అనే అవాస్తవ ప్రాజెక్టును ప్రవేశపెట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు.

పేజి 2లో ▶

## నిర్మాణ రంగంలో స్వదేశీ వస్తువులనే వాడాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: నగరంలో నిర్మాణ రంగం ఊపందుకుంటుందని, వినియోగదారుల ప్రయోజనాల మేరకు నిర్మాణరంగ సంస్థలు పనిచేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైటెక్స్‌లో నిర్వహించిన క్రెడాయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

పేజి 2లో ▶

# కేటాయింపులు జరిగాకే..
## మిగులు జలాల అంశంపై చర్చ: భట్టి



» ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో బలపడుతుందని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
» విశాఖపట్నంలో జరిగిన ‘స్టాప్ ఓట్ చోరీ’ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని నీటి హక్కుల కోసమే సాధించుకున్నామని చెప్పారు.
» ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల గురించి చర్చ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

విశాఖ: భవిష్యత్‌లో ఏపీలో కూడా కాంగ్రెస్ బలపడుతుందని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విశాఖలో నిర్వహించిన ‘స్టాప్ ఓట్ చోరీ’ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదంపై స్పందించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నీటి హక్కుల కోసమని, రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తయ్యి కేటాయింపులు జరిగాకే మిగులు జలాల అంశంపై చర్చలుంటాయని భట్టి స్పష్టం చేశారు. “సముద్రంలోకి వెళ్లే జలాలు అని మాట్లాడటం సరికాదు. గోదావరిపై మేం చేపట్టిన ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. ఇరు రాష్ట్రాల వాటా తేలిన తర్వాతే ప్రాజెక్టులు కట్టుకుంటే న్యాయంగా ఉంటుంది. రాజకీయ ప్రయోజనాల కంటే మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం. మా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయిన తర్వాత మిగులు జలాలుంటే వాడుకోవచ్చు. మా అవసరాలు తీరకుండా దిగువన ప్రాజెక్టులు నిర్మిస్తే కేటాయింపుల్లో సమస్య వస్తుంది”అని భట్టి అన్నారు.

# ‘ఈసీ’పై చర్యలకు వీల్లేకుండా చట్టం తెచ్చారు: రాహుల్ గాంధీ

బిహార్‌లో ఓట్ల చోరీకి ‘ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ’ ఓ మార్గమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికల సంఘం పై ఎటువంటి చర్యలకు అవకాశం లేకుండా 2023లో కేంద్రం ఓ చట్టం తీసుకొచ్చిందని, ప్రధాని మోదీ– అమిత్ షాలకు ఈసీ సాయం చేస్తున్నందునే ఇలా చేసిందని ఆరోపించారు. ఓటర్ల జాబితా అవకతవకల విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలపై ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు.“ఈ రోజు ఎన్నికల సంఘం ఓ సమావేశం నిర్వహించింది. అయితే.. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీ ఫుటేజీల విషయంలో ప్రభుత్వం చట్టాన్ని ఎందుకు మార్చింది? అదేవిధంగా.. పేజి 2లో ▶



## యాదగిరి క్షేత్రంలో భక్తుల కోలాహలం



మిగతాది 2లో

## నాగార్జునసాగర్‌కు కొనసాగుతున్న వరద.. 22 గేట్లు ఎత్తి నీటి విడుదల



మిగతాది 2లో

# అభివృద్ధి చెందుతోన్న భారత్‌కు ఢిల్లీ ఓ నమూనా - ప్రధాని మోదీ

»దేశ రాజధానిని అభివృద్ధి చెందిన భారత్‌కు ఒక నమూనాగా తీర్చిదిద్దే అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు.

»గత 11 ఏళ్లుగా తమ ప్రభుత్వం అన్ని స్థాయిల్లో దీని కోసం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

»ఢిల్లీలో రూ. 11 వేల కోట్లతో నిర్మించిన రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు.

»ఈ రహదారులతో ఢిల్లీ, పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌలభ్యం మెరుగుపడుతుందని ఆయన తెలిపారు.

»కొత్త రహదారుల వల్ల సోనిపత్, రోహ్‌తక్, బహదుర్‌గఢ్‌తోపాటు గురుగ్రామ్ నుంచి ఐజీఐ ఎయిర్‌పోర్ట్ వరకు ప్రయాణం సులభం అవుతుంది.



అభివృద్ధి చెందుతోన్న భారత్‌కు ఢిల్లీ ఓ నమూనాగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం గత 11 ఏళ్లుగా తమ ప్రభుత్వం అన్ని స్థాయిల్లో కృషి చేస్తోందన్నారు. దేశ రాజధానిలో సుమారు రూ.11వేల కోట్లతో నిర్మించిన రెండు ప్రధాన హైవే ప్రాజెక్టులను ప్రారంభించిన ఆయన.. వీటితో ఢిల్లీ, సమీప ప్రాంత ప్రజలకు ఈ రహదారులు ఎంతో సౌలభ్యంగా ఉంటాయన్నారు.
"అధునాతన కనెక్టివిటీ పొందిన ఢిల్లీ ప్రజలకు అభినందనలు. ప్రపంచం భారత్‌పై ఓ అభిప్రాయానికి రావాలనుకున్నప్పుడు తొలుత దాని చూపు రాజధాని వైపు ఉంటుంది. అందుకే అభివృద్ధి చెందిన దేశానికి ఢిల్లీని ఓ నమూనాగా తయారు చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం మన ప్రభుత్వం అనేక స్థాయిల్లో కృషి చేస్తోంది. గడిచిన 11 ఏళ్లలో ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ప్రయాణం సులభతరమైంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
పార్టీలపై ఈసీ ఎలాంటి వివక్ష చూపదు – సీఈసీ
నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు సమీప ప్రాంతాలకు ప్రయాణ సమయాన్ని తగ్గించే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రెండు కొత్త ప్రాజెక్టులు పూర్తిగా అందుబాటులోకి వస్తే సోనిపత్, రోహ్‌తక్, బహదుర్‌గఢ్‌తోపాటు గురుగ్రామ్ నుంచి ఐజీఐ ఎయిర్‌పోర్టు వరకు ప్రయాణం సులభమవుతుందన్నారు. అంతకుముందు రోహిణి ప్రాంతంలో మెగా రోడ్ షో నిర్వహించిన మోదీ.. ప్రాజెక్టు పనుల గురించి సమీక్ష జరిపారు.

# తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

అమరావతి, ఆగస్టు 17: ఉచిత బస్సు పథకంపై గందరగోళం సృష్టించేందుకు వైసీపీతోపాటు ఆ పార్టీ అనుబంధ మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని టీడీపీ నేతలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం, అమరావతిలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల అమలు, ప్రజల స్పందనపై పార్టీ వర్గాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. అదే విధంగా స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకంపై అన్ని ప్రాంతాల్లోని ప్రజల నుంచి అద్భుత స్పందన వస్తోందని సీఎం చంద్రబాబుకు పార్టీ విభాగాలు వివరించాయి.
ఈ నేపథ్యంలో సూపర్ సిక్స్ – సూపర్ హిట్‌తో వైసీపీ అంతర్మథనంలో పడిందని తెలిపాయి. దీంతో ఆ పార్టీ తప్పుడు ప్రచారానికి దిగుతోందని సీఎంకు పార్టీ వర్గాలు సోదాహరణగా వివరించాయి. ఈ నేపథ్యంలో పార్టీ నేతలకు సీఎం పై విధంగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే పథకాల అమలులో ఎమ్మెల్యేలు, మంత్రులు విధిగా భాగస్వాములు అయ్యేలా చూడాలని పార్టీ యంత్రాంగానికి ఆయన సూచించారు. ప్రజలతో మమేకం కావడం ద్వారానే పథకాలకు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని వ్యాఖ్యానించారు.
అదే సమయంలో పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు కారణంగా తలెత్తిన వివాదాలు, ఘటనలపై సీఎం చంద్రబాబు ఈ సమావేశం వేదికగా పార్టీ వర్గాలతో చర్చించారు. ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యేలపై వచ్చిన వార్తా కథనాలపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. అదే విధంగా అనంతపురం ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై సైతం సీఎం తీవ్ర అసహనం వ్యక్తం చేశారని సమాచారం.
గ్రూపు తగాదాలు, అంతర్గత విభేదాలతో పార్టీకే నష్టం చేసే చర్యలు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదంటూ అనంతపురం ఘటనపై సీఎం చంద్రబాబు స్పందించారు. చిన్న విమర్శకు సైతం ఆస్కారం ఇచ్చేలా వ్యవహారం కాకూడదంటూ పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆయా ఘటనల్లో తప్పు లేకపోయినా.. తప్పుడు ప్రచారం జరుగుతున్నా.. వెంటనే బయటకు వచ్చి ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు.
ఎమ్మెల్యేలు, నేతలు వ్యక్తిగతంగా చేసే పనులు, చర్యలు, ఘటనలు వల్ల పార్టీకి చెడ్డ పేరు తెస్తాయని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఎమ్మెల్యేలు, నేతల తప్పుల వల్ల నష్టం కలిగే పరిస్థితిని పార్టీ ఎందుకు ఎదుర్కోవాలని నేతలను సీఎం చంద్రబాబు ఎదురు ప్రశ్నించారు. ఇక ఈ మూడు ఘటనలపై పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి సీఎం చంద్రబాబు నాయుడు నివేదిక కోరారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకంపై పార్టీ పిలుపు మేరకు చేపట్టిన ర్యాలీలు, కార్యక్రమాలపై కూడా సీఎం చంద్రబాబు సమీక్షించారు. అనంతరం వారికి ఆయన కీలక సూచనలు చేశారు.

# 'ఈసీ'పై చర్యలకు వీల్లేకుండా చట్టం తెచ్చారు: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల కమిషనర్లపై ఎటువంటి కేసు నమోదు చేసేందుకు వీల్లేకుండా 2023లో చట్టం చేసింది. ప్రధాని మోదీ, అమిత్ షాలకు ఈసీ సాయం చేయడంతోపాటు ఓట్ల చోరీలో పాలుపంచుకుం టున్నందుకు ఎవరూ చర్యలు తీసుకోకూడదనే దీన్ని రూపొందించింది" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' తొలిరోజు ముగింపు సభలో ప్రసంగిస్తూ.. రాజ్యాంగాన్ని, 'ఒక వ్యక్తి- ఒక ఓటు' సూత్రాన్ని కాపాడుకునేందుకు పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.

### పార్టీలపై ఈసీ ఎలాంటి వివక్ష చూపదు - సీఈసీ

ఓటర్ల జాబితా వ్యవహారంలో ప్రతిపక్షాల ఆరోపణలను అంతకుముందు ఎన్నికల సంఘం ఖండించిన విషయం తెలిసిందే. ఈసీకి ఎలాంటి భేదభావాలు ఉండవని, అన్ని పార్టీలను సమానంగా చూస్తుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు. ఓటు చోరీ పేరుతో కొందరు అనవసర అనుమానాలు లేవనెత్తుతున్నారని ఆక్షేపించారు. రాజ్యాంగ సంస్థలను అవమానించడం సరికాదన్నారు. 'ఓట్ల చోరీ' ఆరోపణలపై రాహుల్ గాంధీ వారం రోజుల్లోపు అఫిడవిట్ సమర్పించాలని, లేనిపక్షంలో వాటిని నిరాధారమైనవిగా పరిగణిస్తామని స్పష్టం చేశారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి: మంత్రి అనిత



విజయవాడ: పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంపై ఏపీ విపత్తు నిర్వహణ, హోంశాఖ మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పరిస్థితి తీవ్రతను బట్టి ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.
ఎన్డీఆర్ఎఫ్‌తో సమన్వయం చేసుకుంటూ తగినన్ని బృందాలను ముందస్తుగా అందుబాటులో ఉంచాలని దిశానిర్దేశం చేశారు. కొండ ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేస్తూ.. ముందస్తు హెచ్చరికల ఆధారంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉండాలని స్పష్టం చేశారు.

# ఢిల్లీ వెళ్లనున్న మంత్రి లోకేశ్..

## పలువురు కేంద్రమంత్రులతో సమావేశాలు!

అమరావతి: ఏపీలో పెండింగ్ ప్రాజెక్టులపై సంబంధిత కేంద్రమంత్రులతో చర్చించేందుకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్‌శాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం రాత్రి ఢిల్లీ వెళ్లనున్నారు. సోమవారం



పెట్రోలియం రంగానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులపై మాట్లాడనున్నారు.
కేంద్ర ఓడరేవులు, జలరవాణా శాఖ మంత్రి ఓడరేవుల అభివృద్ధి, జలరవాణా ప్రాజెక్టుల గురించి చర్చించనున్నారు.
కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్: వాణిజ్య, పరిశ్రమలకు సంబంధించిన అంశాలపై ప్రతిపాదనలు అందజేయనున్నారు.

పలువురు కేంద్రమంత్రులతో భేటీ కానున్నారు. మంత్రి లోకేశ్ చొరవతో రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టుల రాకతోపాటు వేగంగా అనుమతులు మంజూరయ్యాయి. ఇటీవల రాష్ట్రానికి సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు ఇతర రాష్ట్రాలు పోటీపడగా.. కీలక ప్రయత్నాలు చేసి రాష్ట్రానికి వచ్చేలా మంత్రి లోకేశ్ కృషి చేశారు. తాజా ఢిల్లీ పర్యటనలో సెమీకండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్‌శాఖ మంత్రి అశ్వనీ



వైష్ణవ్‌ను కలిసి మంత్రి కృతజ్ఞతలు తెలపనున్నారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరి.. ఓడరేవులు, జలరవాణాశాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్.. వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్.. విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో సమావేశమవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున వివిధ ప్రతిపాదనలను కేంద్రమంత్రులకు అందజేయనున్నారు.

# నాగార్జునసాగర్‌కు కొనసాగుతున్న వరద.. 22 గేట్లు ఎత్తి నీటి విడుదల

మొదటి పేజీ తరువాయి

నాగార్జునసాగర్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టు 22 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ స్పిల్‌వే ద్వారా 1.71 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఇన్‌ఫ్లో 1.98 లక్షల క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 2.13 లక్షల క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 587 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి స్థాయి సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 305 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# హక్కులను అడగడంలో తప్పులేదు.. సాధించకపోతేనే తప్పు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: స్వాతంత్ర్యం వచ్చి ఇన్నాళ్లయినా కూడా సామాజిక న్యాయంపై చర్చ జరుగుతోందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సమాఖ్య అధ్యక్షుడు మహేశ్వర్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. 'ఎవరెంతో వారికంత న్యాయం జరగాలి' అని రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగేలా రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి వచ్చిందన్నారు.
"ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఆయుధం. అలాంటి ఓట్లను తొలగించి దుర్భర పరిస్థితులు ఏర్పడేలా చేస్తున్నారు. ఈ పోటీ ప్రపంచంలో మన వర్గాలు విజయం సాధించాలి. మన బాధ్యతగా మార్గదర్శకత్వాన్ని రాబోయే తరాలకు అందించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాలు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరిగేలా అన్ని కార్యక్రమాలు చేపడుతోంది. మన హక్కుల కోసం అడగడంలో తప్పులేదు. మన హక్కులు సాధించుకోలేకపోతేనే తప్పు. రాబోయే కాలంలో పోటీ ప్రపంచంలో మన వర్గాలు ముందుండాలి"అని మంత్రి పొన్నం అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి వివేక్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి క్షేత్రంలో భక్తుల కోలాహలం

మొదటి పేజీ తరువాయి

యాదగిరిగుట్ట: శ్రావణ మాసం చివరి ఆదివారం సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తజనులతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట కోలాహలంగా మారింది. ఇష్టదైవాన్ని దర్శించేందుకు కుటుంబ సభ్యులతో వచ్చిన భక్తులు స్వామి దర్శనం కోసం సముదాయాలలో బారులు తీరారు. భక్తులతో దర్శన వరుసలో సముదాయాలు నిండిపోయాయి. ధర్మదర్శనం కోసం భక్తులు గంటల కొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.
ఆదివారం నిత్య కైంకర్యాలను ఆలయ ఆచారంగా చేపట్టారు. శ్రీసుదర్శన నారసింహ హోమం, శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. 126 జంటలు కల్యాణ పర్వంలో పాల్గొని ఆశీస్సులు పొందారు.

# సీఎం చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఫార్మాసిటీ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్‌రెడ్డి ఆకాంక్ష నెరవేరదన్నారు. తెలంగాణ ఫార్మాసిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ మండిపడ్డారు.
కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ ప్రాజెక్టును ప్రవేశపెట్టారని కేటీఆర్ దుయ్యబట్టారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారుచేశామన్నారు. స్థానిక రైతులు రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వచ్చి తమ భూములను ఫార్మాసిటీ కోసం ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. రైతన్నలు ఫార్మా కంపెనీల కోసం కేటాయించిన భూముల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# నిర్మాణ రంగంలో స్వదేశీ వస్తువులనే వాడాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



మొదటి పేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పుల దృష్ట్యా బిల్డర్స్ స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని సూచించారు. నిర్మాణ రంగానికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. నిర్మాణ రంగ వ్యాపారులు ఇళ్ల నిర్మాణం నాణ్యతలో రాజీ పడొద్దన్నారు.
"ఇప్పటికే హైదరాబాద్.. ఐటీ, ఫార్మా రంగాల్లో దూసుకెళ్తోంది. నిర్మాణం రంగంలోనూ దూసుకుపోతోంది. అంతర్జాతీయ విమానాశ్రయాలు, జాతీయ రహదారులు మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందజేస్తోంది. వరంగల్‌లో విమానాశ్రయం రాబోతోంది. ఆదిలాబాద్‌లోని డిఫెన్స్ ఎయిర్‌పోర్టును ప్రజా ఎయిర్‌పోర్టుగా మారుస్తున్నాం. ఎంఎంటీఎస్ రైళ్లను ఏసీ రైళ్లుగా మారుస్తాం. సాంకేతిక కారణాలతో మెట్రో పెండింగ్‌లో ఉంది. దాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం. సికింద్రాబాద్‌లో రూ.720 కోట్లతో రైల్వే పనులు చేస్తున్నాం. హైదరాబాద్-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పూర్తి చేస్తాం"అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# జన్నారం బుడగ జంగాల కాలనీ నీ సందర్శించిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి జన్నారం మండలం**

ఆగస్టు 17 ఆదివారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని బుడగ జంగాల కాలనీ వాసులను శనివారం కురిసిన భారీ వర్షానికి బుడగ జంగాల కాలనీ మొత్తం మునిగిందని తెలుసుకున్న ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం రోజునా ఉదయం 11 గంటలకు ఆ కాలనీకి చేరుకొని వారి మంచి చెడులను అడిగి తెలుసుకోవడమే కాకుండా నీట మునిగిన ఇళ్లలోనీ సామాగ్రిని పరిశీలించారు అనంతరం ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ మూడు నాలుగు రోజులలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అవసరాన్ని బట్టి ఇండ్ల నుండి బయటికి రావాలని వారికి



కోరారు అదేవిధంగా గోదావరి పరిహార లోతట్టు ప్రాంతాల ప్రజలు సమీపంలో ఉన్న గోదావరి నది గుండా పశువులు భయపడానికి వెళ్లవద్దని ముఖ్యంగా కలమడుగు ధర్మారం బాదం పెల్లి చింతగూడ రోటి గూడ తపాలాపూర్ తిమ్మాపూర్ రాంపూర్ గ్రామాల ప్రజలు పశువుల మేపుటకు గోదావరి పరిసర ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచించారు అనంతరం బుడగ జంగాల కాలనీవాసులు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలోనే నీళ్లు ఇండ్లలోకి వస్తున్నాయని మా సమస్యను పరిష్కరించాలని తెలిపారు అనంతరం ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ మీ సమస్యలను త్వరలోనే తీరుస్తామని మీకు ఏ సమస్య ఉన్న మండల తాసిల్దార్ కు ఎంపీడీవో కు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు అనంతరం బుడగ జంగాల కాలనీవాసులు శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కు పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ యొక్క కార్యక్రమంలో మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంపీడీవో ఉమర్ షరీఫ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ అలీఖాన్. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ గ్రామ వైస్ చైర్మన్ ఫాసిల్లా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. మండల పొనకల్ గ్రామపంచాయతీ ఈ వో రాహుల్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ కార్డుతో ఆధార్ కార్డు లింక్ చేయాలి చీపు ఎలక్షన్ కమిషన్కు లేక రాసిన - మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి

**జగిత్యాల నియోజకవర్గం జనసముద్రం ఆగస్టు 17**

బోగస్ ఓట్లతో కొన్ని పార్టీలు గెలవాలని చూస్తున్నాయని మాజీ మంత్రి జీవన్ రెడ్డిఆరోపించారు ఆధార్ కార్డును ఓటర్ జాబితాతో లింకు చేయాలని కోరుతూ మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శనివారం చీఫ్ ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాశారు. దేశంలో పార్లమెంటు, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఓటర్ జాబితాను పారదర్శకంగా రూపొందించి ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛ పూరిత వాతావరణంలో వినియోగించుకునేలా చర్యలు తీసుకునే బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉందన్నారు. దేశంలో ప్రతి సంక్షేమ పథకానికి లబ్ధిదారుల ఎంపికకు ఆధారంగా భావించే ఆధార్ కార్డును ఎన్నికల కమిషన్ బీహార్



రాష్ట్రానికి సంబంధించి ఓటర్ లిస్టు స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్లో ఓటర్ గుర్తింపు కార్డు జాబితాలో ఆధార్ కార్డును గుర్తింపు కార్డుగా పరిగణలోకి తీసుకోకుండా 65 లక్షల ఓటర్ల పేర్లను ఓటర్ జాబితా నుండి తొలగించడం భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాయడమేనన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన అనంతరం అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణలో రెండు చోట్ల ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల సంఖ్య లక్షలు ఉండటంతో వారు శాసనసభ. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ఆస్కారం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఇటు పట్టణాల్లో, అటు గ్రామాల్లో రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్న ఓటర్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావితం చూపే అవకాశం ఉన్నందున ఆధార్ కార్డును ఓటర్ జాబితాకు లింకు చేయడం ద్వారా ఓటు డూప్లికేసిని నిలువరింప చేయవచ్చని లేఖలో పేర్కొన్నారు

# మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అపార్ట్మెంట్ లో ఎలాంటి అనుమతులు లేకుండా ఐడియల్ స్కూల్ నిర్వహణ

- ఫిర్యాదుపై స్పందించని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్
- నోటీసులకే పరిమితమైన జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి
- ఫిర్యాదు పై స్పందించని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జనసముద్రం న్యూస్ : ఆగస్టు 17 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

పెద్దపల్లి జిల్లా కేంద్రం పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ లోని సురభి కాలనీలో గుండా శ్రీధర్. తండ్రి. నందయ్య ఇ.నెం:- 2-1-15/14/బి/4. లో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నాడని అపార్ట్మెంట్ పై చర్యలు తీసుకోవాలని తేది : 10-03-2025. రోజున మున్సిపల్ కమిషనర్ కు పిర్యాదు చేయడం జరిగిందని రాష్ట్రీయ హిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు జాపతి రాజేష్ పటేల్ తెలిపారు. అలాగే ఇట్టి అపార్ట్మెంట్ లో ఎటువంటి




అనుమతులు లేకుండా ఐడియల్ స్కూల్ ని నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఐడియల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తేది:- 03-06-2025. రోజున విద్యాశాఖ అధికారి కి ఫిర్యాదు చేయగా కేవలం ఆర్.సి. నెంబర్.1441/%గా%1/2025 తేదీ: 06/06/2025 , తేదీ: 16/06/2025 లలో 2 నోటీసులను మాత్రమే జారీ చేశారు. అట్టి నోటీసుల పై ఐడియా స్కూల్ యాజమాన్యం ఎలాంటి స్పందన లేదు. ఆ తర్వాత పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి అట్టి ఐడియల్ స్కూల్ పై ఎలాంటి చట్టపరమైన చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదని అంతేకాకుండా జిల్లా కలెక్టర్ కి తేది : 17-06-2025 రోజున పిర్యాదు చేయడం జరిగిందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఫిర్యాదుపై ఇప్పటి వరకు స్పందించలేదని జాపతి రాజేష్ పటేల్ పేర్కొన్నారు.

**చర్యలు జరగకపోవడానికి కారణం అధికార ప్రజాప్రతినిధుల**




**అండనేనా?**

ఫిర్యాదులపై ఫిర్యాదు చేస్తున్న చట్టపరమైన చర్యలు జరగకపోవడానికి కారణం అధికార ప్రజాప్రతినిధుల అండతో అపార్ట్మెంట్ పై , స్కూల్ యాజమాన్యం పై చర్యలు జరగడం లేదని , పెద్దపల్లి మున్సిపల్ అధికారుల పై అపార్ట్మెంట్ యాజమానిపై , విద్యాశాఖ అధికారులపై ఐడియల్ స్కూల్ యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో రాష్ట్రీయ హిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ లోకాయుక్త హైదరాబాద్ లో పిర్యాదు చేయడం జరిగిందని జాపతి రాజేష్ పటేల్ అన్నారు. రాష్ట్రీయ హిందూ పరిషత్ చేసిన పిర్యాదును స్వీకరించిన తెలంగాణ లోకాయుక్త వారు 620/2025/బి1. ప్రెసిడెంట్ నెంబర్ నమోదు చేసి లేఖ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందని జాపతి రాజేష్ పటేల్ తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ జగజ్జనని కాళికా మహాదేవి ముఖద్వారము శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 18 నల్గొండ జిల్లా. చింతపల్లి**

చింతపల్లి మండలంలోని అంగడి కుర్మపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ జగజ్జనని కాళికా మహాదేవి ముఖద్వారము శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, జగజ్జనని కాళికా మహాదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గ్రామస్తుల సమస్యలను విని తక్షణమే స్పందించి, వారి సమస్యలను పరిష్కారించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జగజ్జనని కాళికా మహాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ



దేవరకొండ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు,మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,యూత్ కాంగ్రెస్ నాయకులు , ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుల మండపాల లను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి జగిత్యాల ఎస్పీ శ్రీ అశోక్ కుమార్

**జగిత్యాల్ నియోజకవర్గం జనసముద్రం ఆగస్టు 17**




ఈనెల 27న జరిగే వినాయకుడు వేడుకలు కొరకై జగిత్యాల జిల్లాలో మండపాలు కొరకై పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపం నకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని , ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ తెలిపారు.గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు http://policeportal.tspolice.gov.in అనే సైట్ నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు. వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే వారికి జగిత్యాల జిల్లా పోలీసు వారి విజ్ఞప్తి భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం. గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి. మండపంలో 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు

# పేద కుటుంబంను ఆదుకున్న రాక్ ఆర్కే సేవా ఫౌండేషన్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 18 నల్గొండ జిల్లా. దేవరకొండ**



జక్కుల లింగం యాదవ్ మెకానిక్ షెడ్ లో చిన్నతనం నుండి పని చేసిన హుస్సేన్ చిన్ననాటి నుండి కడుపేదరికం లో ఉండి నేటితో ఒక దాంపత్యం జీవితంలో అడుగు పెడుతున్న శుభసందర్భంగా పెళ్లికానుకగా తనవంతు సహాయంగా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మరియు జక్కుల లింగం, కరాటే మాస్టర్ శ్రీను అన్వార్, .మక్బూల్ , గుండాల వెంకట్ యాదవ్, డ్యాన్స్ మాస్టర్ జగన్ ఆకాష్ పెళ్ళి విందు కు అవసరం అయినా బియ్యం మరియు కిరాణం అందించడం జరిగింది.ఈ సందర్భంగా పెళ్ళికొడుకు హుస్సేన్.ఆర్కే.సేవా ఫౌండేషన్ వారికీ కృతజ్ఞతలు తెలిపారు

# ఫేక్ టీసి తో అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న ఆయా?

- ఏండ్లుగా బయటపడని నిజం?
- ఖమ్మంపల్లి గ్రామంలోని ప్రజల నుండి ఆరోపణలు వచ్చిన పట్టించుకోని అధికారులు?
- శాఖ అధికారుల పాత్ర ఏమైనా ఉందా?




**జనసముద్రం న్యూస్ : ఆగస్టు 17 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ - 3 లో పనిచేస్తున్న ఆయా సరైన చదువు లేకున్నా ఒక ఫేక్ టిసిని సృష్టించి అధికారులకు సమర్పించి ఉద్యోగం పొందిందని అట్టి ఆయా పై గ్రామంలోని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్న అధికారులు సమగ్ర విచారణ జరపట్లేదని ప్రాజెక్ట్ అధికారులు , జిల్లా అధికారులు అండదండలతో సంవత్సరాలుగా ఆయా గా కొనసాగుతూనే ఉందని గ్రామ ప్రజల నుండి ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా ఖమ్మంపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ 3 లోని ఆయా చదువుకున్న స్కూలు , చదువు విద్యార్హతలపై , టీసీ పై , సమగ్ర పూర్తి విచారణ చేపడితే నిజానిజాలు బయటపడతాయని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**



ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో ప్రారంభమైన. సుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ -సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి . ప్రారంబించారు.వారు మాట్లాడుతు..గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ప్రతి గ్రామంలోని,ప్రతి కుటుంబానికి ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే సంకల్పంతో మొదటగా. మేడిగడ్డ తండాలో. ప్రారంభించిన ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్.సేవలు ఆదివారం ఉదయం 08:00 గంటల నుండి విజయవంతంగా కొనసాగుతున్నాయి... ఉచిత మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అందించనున్నట్లు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.తెలిపారు.

# లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**



స్వదేశీ స్వలంబన స్వాభిమానం సుస్థిరాభివృద్ధి సాధనల కోసం గాంధీయే మార్గం గొప్పదని బాపూ బాటలో భాగంగా అక్టోబర్లో గాంధీజీ లక్ష విగ్రహాల సాహిత్యము చరఖాల ప్రదర్శనలతో జాతీయ స్థాయి సమ్మేళనం పోస్టర్ ను ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము. లాంఛనంగా ఆవిష్కరించారు . ఆదివారం ఉదయం ఆమనగల్ లో గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని ఇంటింటా గాంధీ ప్రతి హృదయంలో శాంతి లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన స్వదేశీ మేళా పోస్టర్ కరపత్రాలు తదితర సాహిత్యమును లాంచనంగా ఆవిష్కరించారు. ప్రముఖ సంఘ సేవకులు రాము మాట్లాడుతూ ప్రతి ఇంటిలో గాంధీజీ భావజాలం ఉన్నట్లయితే ఆ ఇల్లు ప్రశాంతమైన వాతావరణం ప్రతి హృదయం శాంతి మయంగా ఉంటుందని వందకు పైగా దేశాలలో మహాత్మా గాంధీ తత్వం ఏదో ఒక రూపేనా వర్ధిల్లుతుందని ఆయన అన్నారు. అక్టోబర్ నెలలో నగరంలోని ఎల్బి స్టేడియం లో ఆరు రోజులు మహాత్మా గాంధీ సుస్థిర మహా విజ్ఞాన సదస్సు స్వదేశీ మేళాను నిర్వహిస్తున్నామని లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన వెయ్యి చరకాల లక్ష గాంధీ పుస్తకాల ప్రదర్శనలు ఉంటాయని గాంధీ గ్లోబల్ సాహిత్య అధ్యక్షుడు కే గోపాల్ వివరించారు. ఇది ఒక గాంధీ మహోత్సవంగా జాతీయస్థాయిలో భారీగా నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ సాహితి అధ్యక్షులు కే గోపాల్ జి లక్ష గాంధీ విగ్రహాల కమిటీ కో కన్వీనర్ పల్లె శ్రీనివాస్ గౌడ్, శ్రీను నాయక్, భాస్కర్, రమేష్, రాకేష్, గోపాల్, శివ, జైపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు .

సోమవారం ఆగస్ట్ 18 2025

# ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి:జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకాన్ ఐపీఎస్.,

- భద్రత,బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం.
- తెలంగాణ రాష్ట్ర పోలీసు వెబ్‌సైట్‌లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు....

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు**

లింక్: https://policeportal.tspolice.gov.in/ ల్లాలో గణేష్ మండపం నిర్వహణకు మండపాల నిర్వహకులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ %https://policeportal.tspolice.gov.in/ నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ,మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని, ఈసమాచారం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందన్నారు.పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని,ఆతరువాతనే వినాయక మండాపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.



గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు. 1.గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే. 2.ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. 3.నిర్దేశించిన సమయనికి నిమార్జనం పూర్తి చేయాలి. 4.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. 5.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. 6.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. 7.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. 8.మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదు. 9. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. 10.గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. 11. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి. 12.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం.. 13.విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. 14.మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించలని సూచించారు.

# భారీ వర్షాలు,వరదల కారణంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి,

- అధికారులు, సంబంధిత సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండాలి,
- యూరియా,ఫర్టిలైజర్స్, ఎరువుల, కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు,
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు వరదల కారణంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యంత్రాంగం ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, జిల్లాస్థాయి నుండి గ్రామస్థాయి వరకు సిబ్బంది ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలనీ, యూరియా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంత్రి సీతక్క అన్నారు,
- ఆదివారం ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ





**సుధీర్ రామ్నాథ్ కేకన్ సంబంధిత అన్ని విభాగాల అధికారులతో వర్షాలు, వరదల పరిస్థితిపై ములుగు పర్యటన నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 17**

మహబూబాబాద్ కలెక్టరేట్ నుండి కలెక్టర్, అధికారులు, సంబంధిత సిబ్బంది ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో వరదలు, వాగులు లో లెవెల్ వంతెనలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, గత సంవత్సరం వరదల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని, ఈసారి అలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, అన్ని విభాగాల సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు, మండల స్థాయిలో సంబంధిత అన్ని విభాగాల సిబ్బందితో కలిసి కమిటీ ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలో రెవెన్యూ, పోలీస్ ,ఇరిగేషన్, ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులతో ఎమ్మెల్యేలు, ఎంపీలను, సీనియర్ అధికారులను నియమించాలని, వారి సూచనలు, సలహాల ప్రకారం పక్కా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు, అధికారులందరూ క్షేత్రస్థాయిలో వారి కార్య స్థానంలోనే ఉండాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలన్నారు, చెరువులు, వాగులు, కుంటల, వద్దకు ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, పర్యాటక ప్రాంతాల వద్ద పోలీస్ సిబ్బంది భారీకేట్స్ చెక్పోస్టులు నిర్వహించాలని, ఒక్క ప్రాణం నష్టం జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు, గత వరదల కారణంగా తాత్కాలిక మరమ్మతులు చేసిన చెరువులు కుంటలు యొక్క పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదాలను సిద్ధం చేయాలన్నారు, జిల్లాలో యూరియా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొంతమంది అసత్య, ఉద్దేశపూర్వక వార్త కథనాలు ప్రచురించడం జరుగుతుందని అలాంటివి చేయకూడదని సూచించారు, అందుకు జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల యొక్క వివరాలను సేకరించి వారికి అవసరం ఉన్న మేరకు యూరియాను సరఫరా చేయాలని సూచించారు, రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు, ఆగ్రోస్, తదితర షాపుల ద్వారా ఆన్లైన్ విక్రయాల వివరాలను సేకరించాలన్నారు, జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఫ్, బృందాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అధికారులకు జిల్లా యంత్రంగానికి వర్షాలు, వరదలు, యూరియా తదితర అంశాలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని, సిబ్బంది అందరికీ క్షేత్రస్థాయిలో ఉండే విధంగా ఆదేశాలు జారీ చేశామని, కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతానికి ఎలాంటి ఆందోళనకర పరిస్థితులు లేవని, ముందస్తు చర్యలు తీసుకొని సిద్ధంగా ఉన్నామని మంత్రి కి వివరించారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, ఆర్డిఓ కృష్ణవేణి, అన్ని మండల నుండి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 18**

**నల్గొండ జిల్లా. చింతపల్లి**

చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన యాచారం పద్మ జంగయ్య గార్ల కుమార్తె లౌక్య దివ్య.వంశీ వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు మాల్ జె. పి. మహల్ ఫంక్షన్.హాల్ లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మండల ముఖ్య నాయకులు మాజీ జెడ్పీటీసీలు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యూత్ కాంగ్రెస్ నాయకులు.ఎన్ ఎస్ యు ఐ.నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల జిల్లా భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**



గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి. అప్లికేషన్ నమోదు చేయుటకు వాడవలసిన లింక్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్. పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపం నకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని , ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ తెలిపారు.గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు http://policeportal.త్సపోలీస్.గవర్నమెంట్.ఇన్ అనే సైట్ నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు. వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే వారికి జగిత్యాల జిల్లా పోలీసు వారి విజ్ఞప్తి. 1. భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం. గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి. 2. గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి. 3. మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. 4. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి. మండపంలో 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటరీలను నియమించాలి. 5. గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలి, షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తతో, ఫైర్ ఎక్సటింగుషేర్ డ్రమ్ముల్లో నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి. 6. మండపాల్లో మరియు శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదు.విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. 7. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం. మండపాల వద్ద నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమలు నిర్వహించేటప్పుడు పోలీసు వారికి ముందుగానే తెలియపరచాలి. తద్వారా మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీస్ శాఖ చూసుకోవడం జరుగుతుంది. 8. మండపాల్లో ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే దయల్ 100, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. 9. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిర్దిష్ట సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చూసుకోవాలి.మధ్యాహ్నం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి. 10. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున మరియు నిమజ్జనం రోజున నిర్వాహకులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలిగించకుండా శోభాయాత్రను నిర్వహించుకోవాలి. 11. గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లడం చేయకూడదు.శోభయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా స్లొగన్స్ చేయకూడదు. శోభయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధం. 12. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి రుమర్స్, వదంతులు నమ్మకూడదు ఎలాంటి సందేహం ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా దయల్ 100 కి సమాచారం అందించాలి. 13. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే పోలీస్ శాఖ గణేష్ మండపల వద్ద, శోభాయాత్రలో మహిళలకు, పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు. 14. గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలను సరైన కండిషన్లో ఉండాలి , అదేవిధంగా డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం సంబంధించిన పేపర్స్ ఉండాలి. 15. గణేష్ మండపాలో పాయింట్ బుక్స్ ను ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో పోలీస్ శాఖ వారు మండపాలను పర్యవేక్షిస్తారు వారికి సహకరించాలి. పోలీసు వారు సూచించిన పై నియమాలను మరియు నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరగడానికి పోలీసు వారికి సహకరించవలసిందిగా మనవి.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించారు బిజెపి నాయకురాలు డాక్టర్ భోగ శ్రావణి.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**




జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ప్రతి ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించే అంబేద్కర్ స్మరణం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పూల మాలతో నివాళ్లు అర్పించి అంబేద్కర్ సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని భోగ శ్రావణి. మాట్లాడుతూ దేశంలోని సబ్బండా వర్గాలకు అంబేద్కర్ నాయకులు అని కొనియాడారు. ప్రపంచంలోని అతిపెద్ద రాజ్యాంగం లికించి కార్మికులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చట్టాలు, రక్షణలు కల్పించారు. చిన్న కుటుంబంలో పుట్టి అంటరానితనం అనే వివక్షతకు బలై కనీసం మంచి నీరు కూడా తాగలేని పరిస్థితి ఎదురుకొన్నారు. చదువుకోవడానికి ఒక మూలన కూర్చోపెట్టడం ఓర్చుకొని ప్రపంచంలోనే పెద్ద గ్రంథాలయంలోని పుస్తకాలు చదివారు. అలా చిన్న గుడిసె ఉద్భవించిన నిప్పు రవ్వ మహోజ్వల జ్యోతి అయి దేశంలోని అడుగు బలహీన వర్గాలకు మార్గదర్శకం చేస్తుంది. భవిష్యత్ తరాలకు ఆశా కిరణంగా ఉంటారు. వారి రచనలు చదువుతుంటే రోమాలు నిక్కబడుచుకుంటాయి. ఒక నవల చదివి అంశాలను పేజీతో సహా గుర్తుపెట్టుకొన్న వారి మేధస్సు చాలా గొప్పదన్నారు. ప్రత్యేకించి మహిళలు పని ప్రదేశంలో రక్షణలు ఉండాలని రాజ్యాంగంలో కల్పించారు. ప్రతి ఆదివారం అంబేద్కర్ మరణం కార్యక్రమం నిర్వహిస్తున్న నల్ల శ్యామ్ అభినందనలు తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు ద్యావర సంజీవరాజ్, ప్రధాన కార్యదర్శి మేనేమి రవీందర్రావు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, మద్దెల నారాయణ, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు,కస్త

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.17)**

**జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకులు కొలను జీవన్ రెడ్డి బామ్మర్ది నిఖిల్ రెడ్డి కావ్య వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,జక్కి నగేష్,బానోత్ నరేందర్ నాయక్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బద్ధం శేఖర్ రెడ్డి,కొంతం భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుందుర్పి మండలంలో వరుస చోరీ లు.....

- బెంబేలు ఎత్తున్న మండల ప్రజలు.
- మెన్న మారమ్మ దేవాలయంలో, నిన్న ఇంటిలో, నేడు పొలంలో చోరీ.
- అపిలేపల్లి గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం. ట్రాన్స్ఫార్మర్ల లోని కాపర్ వైరి అపాహరణ.

**కుందుర్పి , ఆగస్ట్ 18, జనసముద్రం న్యూస్**
మండలంలో ఏదో ఒక గ్రామంలో రోజు దొంగతనాలు చేసుకుంటూనే ఉన్నాయి అని చెప్పడంలో సందేహం లేదు. మండల పరిధిలోని మొన్న ఎర్రగుంట దేవాలయంలో వెండి బంగారు చోరి, నిన్న జంబుగుంఫల గ్రామంలో



తాళంవేసిన ఇంటిలో చోరీ ,నగదు యాంగ్లీసు కమ్మలు,అపహరణ, ఈ రెండు ఘటనలు మరవ కుండానే తిరిగి నేడు అఫిలే పల్లి గ్రామ పొలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మరులోని కాపర్ విద్యుత్ తీగల చోరీ చేసిన ఘటనలు చోటు చేసుకున్నాయి. దీంతో మండల ప్రజలు ఏ సమయంలో ఏమి జరుగుతుంది అని బీతితో బాంబేలు ఎత్తుతున్నారు. ఈ చోరీలకు పేకాట, తాగుడుకు బానిసైన పేకాట, జుదారులే ఈ ఘటనలకు పాల్పడి ఉంటారని చోరీ బాధితులకు అనుమానం బలంగా ఉందని చర్చించుకుంటున్నారు. మండలంలోని గతంలోను అనేక దొంగతనాలు జరిగిన విటిని చేదించడంలో పోలీసులు విపులమవుతున్నారని విమర్శలు మండల ప్రజలు లేకపోలేదు. ప్రభుత్వానికి జరిగిన అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలం ఆపిలేపల్లి గ్రామంలో శనివారం రాత్రి ట్రాన్స్ఫారంను గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. ఈ ఘటనలో ట్రాన్స్ఫార్మర్లు లో ఉన్న కాపర్ వైరీని గుర్తుతెలియని నిందుతులు దొంగలించుకుని పోయారని ఆ గ్రామస్తులు సామాజిక మాధ్యమాల్లో హాల్ చల్ చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా చోరీ ఘటన పైన పోలీసులు ప్రత్యేక నిఘవుంచి నిందితులను పట్టుకోవాలని వీరిపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనతో అన్నదాతలకు ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎది ఏమైనా మండలంలో వరుసగా జరుగుతున్న చోరీలకు చెక్కుపెట్టేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండలు ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధికి నోచుకోని ముళ్లమెట్ట గ్రామం.

- కొళాయిల నుంచి వస్తున్న బురద నీరు-గ్రామ ప్రజలకు ఆధారం ఊట నీరు.

**కొయ్యూరు జనసముద్రం న్యూస్ఆగస్టు తేది 18**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, డౌనూరు పంచాయతీలోని ముళ్లమెట్ట గ్రామం రోడ్డు మరియు తాగునీటి సమస్యలతో సతమతమవుతోంది. బచ్చింత నుండి ముళ్లమెట్టకు దాదాపు 2 కిలోమీటర్ల రహదారి సౌకర్యం లేకపోవడం,మధ్యలో రెండు కొండ వాగులు వర్షాకాలంలో ప్రమాదకరంగా మారడం ప్రధాన సమస్యగా ఉందనీ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ వాగుల వల్ల గతంలో



ప్రాణనష్టం జరిగిన సంఘటనలు ఉన్నాయని, 2022లో రోడ్డు మంజూరై ఒక రోజు పని ప్రారంభమైనప్పటికీ,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతి లేకపోవడంతో పనులు నిలిచిపోయాయనీ, అప్పటి కలెక్టర్ జోక్యం చేసుకొని అనుమతి ఇప్పించినప్పటికీ, ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణం ప్రారంభం కాలేదనీ విన్నవించుకున్నారు. ఇటీవల కొయ్యూరు మండలంలో 9 గ్రామాలకు రోడ్డు నిర్మాణానికి అనుమతి మంజూరైందని, మా ఊరి రోడ్డుకి కూడా సర్వే జరిగిందని,అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకొని రోడ్డు పనులు ప్రారంభించాలని గ్రామస్తులు విన్నవిచుకున్నారు. అలాగే గ్రామంలో కొళాయిలు ఉన్నప్పటికీ బురద నీరు రావడం వల్ల తాగునీటి సమస్య తీవ్రంగా ఉందనీ,ఫలితంగా ఊట నీటిని తెచ్చుకుని తాగుతున్నామని,దీని వల్ల రోగాల బారిన పడుతున్నామని అధికారులు స్పందించాలని, కొళాయిల్లో నుంచి బురద నీరు రావడానికి కారణం తెలుసుకొని, సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అద్భుతమైన క్షేత్రమే... నాగల మడక సుబ్రహ్మణ్యస్వామి.

- భక్తులు పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న సామి.
- ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుంచి విరివిగా జాతర కు హాజరు.
- ఆది ,మధ్య ,అంత్య, ఈ మూడు క్షేత్రాలు కలిపితే ఒక్కసారి నెలకొటుంది.
- స్వామివారిని ఎవరైతే భక్తులు దర్శించి ఆరాదీస్తారో, వారి సకల అబిష్టాలు పొందుతారు.
- విజయనగరం రాజుల ఆ స్థానానికి చెందినది కేత్రం.
- శ్రీరామచంద్రుడు ఇక్కడ నివసించినట్లు చరిత్ర.
- ప్రతిఏటా కొక్క కి కాలినడకన వెళ్లే భక్తుడే అన్నం అన్నంభట్టు.
- జాతరలో జరిగే పది రోజుల పాటు వృషభ రాజులు రాకతో విక్రయాలు.

**కుందుర్పి, ఆగస్టు 18 , జనసముద్రం న్యూస్**
కుందుర్పి మండలానికి ఆంధ్ర సరిహద్దు ప్రాంతం అయిన కర్ణాటక లోని నాగలమడక శ్రీ సుబ్రహ్మణ్య స్వామి క్షేత్రం చాలా అద్భుతమైనది అనడంలో అతిశయోక్తి లేదు. కర్నాటక రాష్ట్రములో మూడు ప్రఖ్యాత సుబ్రహ్మణ్య క్షేత్రాలు కలవు. అవి ఒకటి ఆది సుబ్రహ్మణ్య కుక్కే సుబ్రహ్మణ్య, , రెండు మధ్య సుబ్రహ్మణ్య ,ఘాటి సుబ్రహ్మణ్య అంత్య, సుబ్రహ్మణ్య ,నాగలమడక పావగడ నాగలమడికే సుబ్రహ్మణ్య ,అనే మూడు అద్భుతమైన క్షేత్రాలు వెలిసాయి. ఈ నేపధ్యంలో ఈ మూడూను కలిపితే ఒక సర్పాకారం ఏర్పడుతుంది. ఈ మూడు క్షేత్రాలను ఎవరు దర్శించి స్వామిని ఆరాధిస్తారో, వారికి ఉన్న సకల కుజ, రాహు, కేతు దోషములు, సకల నవగ్రహ దోషములు పరిహరింపబడి, స్వామి



అనుగ్రహమును పొంది, సకల అభీష్టములు పొందుతారు. ఈ ప్రదేశం ఆనాడు విజయనగర రాజుల ఆస్థానానికి చెందినదని అంటారు. తద్వారా శ్రీరామచంద్రుడు వనవాస కాలంలో నాగలమడకలో నివాసం ఉన్నట్లు చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. శ్రీరాముడు ఈప్రదేశం వదలి కామనదుర్గ ,నీళ్లమ్మనహాళ్ళి, కాకాద్రి కొండకు ప్రయాణ మైనట్లు చెబుతారు. ఈ కొండనే కామిలకొండ అని పిలుస్తారు. ఈ కొండపై శ్రీ రామచంద్ర స్వామి వారి గుడి వెలసినది. నాగలమడకలో అన్నంభట్టు అనే బ్రాహ్మణుడు ఉండేవారని ఆయన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భక్తుడిగా వుంటూ దక్షిణ కర్ణాటక ప్రాంతంలోని కుక్కే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనానికి ప్రతి సంవత్సరం కాలి నడకన హాజరయ్యేవారని అంటారు. ఫలితంగా ఒకసారి వృద్ధాప్యంలో అన్నంభట్టు వారు కుక్కేలో రథం లాగే సమయానికి చేరుకోలేక పోయారని, అయితే భక్తులు ఎంతమంది లాగినా కూడా రథం ముందుకు కదలక అలాగే నిలిచి పోయిందని అన్నంభట్టు వారు అక్కడకు చేరుకొని రథం పగ్గాలపై చేయి వేసిన వెంటనే రథం కదిలిందని పూర్వీకులు చెబుతారు. నాగాభరణం... వృద్ధాప్యంలో ఇక్కడకు రాలేవని అందువల్ల నాగలమడకలోనే ఉంటూ సేవ చేయమని చెప్పి నాగాభరణంను అన్నంభట్టుకు కుక్కే సుబ్రహ్మణ్య స్వామి ఇచ్చినట్లు పెద్దలు పేర్కొంటున్నారు. ఆ నాగాభరణంను తీసుకువచ్చి ఇక్కడ ప్రతిష్ఠించడం వల్లనే నాగలమడక అని పేరు వచ్చిందంటారు. కాగా అది కూడా స్వామి కలలో కన్పించి పెన్నానది పరివాహకం వద్దనే ప్రతిష్ఠించమని చెప్పడంతో నాగుల కోసం వెతుకుతున్న సందర్భంలో ఒక రైతు పొలంలో నాగలితో దున్నుతుండగా ఆ సమయంలో నాగులను పోలిన రాళ్ళు లభ్యం కావడంతో ఆ రాళ్ళనే ప్రతిష్ఠించినట్లు చెబుతారు. ప్రారంభంలో కేవలం నాలుగు స్తంభాలు నిలబెట్టి రాతిబండపరచి మంటపాన్ని నిర్మించారని రొద్దంకు చెందిన బాలసుబ్బయ్య అనే వ్యక్తి .ఈ మంటపంలో వ్యాపారంకు సంబంధించిన సరుకులు పెట్టుకుని నిద్రిస్తుండగా స్వామి కలలో కనిపించి ఆలయం నిర్మించాలని చెప్పడంతో ఆయన ఆలయ నిర్మాణానికి కృషి చేసి సఫలీకృతుడైనట్లు తెలిసింది. కావున ఆ వంశానికి చెందిన వ్యక్తులు ఇప్పటికీ ప్రతి సంవత్సరం ఇక్కడ జరిగే రథోత్సవంలో అన్నదాన కార్యక్రమం గొప్పగా నిర్వహిస్తున్నారు. నాగలమడకలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఉండే శిల్పం సుందరంగా మూడుచుట్లు చుట్టుకుని ఏడు శిరస్సు లు కల్గిన మూడు అడుగుల నాగప్పస్వామి శిల్పం చూసిన భక్తులకు తక్షణం భక్తి భావన కలుగుతుంది.పుల్లివిస్తర్ల విశిష్టత నేపధ్యం. ప్రతి ఏడాదికి ఒకసారి నిర్వహించే బ్రహ్మ రథోత్సవంలో లక్షలాది మంది తమ మొక్కుబడులు తీర్చడానికి ఈ ప్రాంతానికి వస్తువుంటారు. అందులో విశిష్టమైనది పుల్లివిస్తర్లు, బ్రాహ్మణులు భోజనం చేసి వదిలిన ఆకులు,తలపై పెట్టుకుని పినాకిని నదిలో స్నానం చేయడం జరుగుతుంది.ఫలితంగా స్వామి రథోత్సవం తర్వాత బ్రాహ్మణులు భోజనం పిదప విడిచిన పుల్లివిస్తర్లు ఏరుకుని వాటిని తలపై పెట్టుకుని నీరున్న చోట తలంటు స్నానాలు చేస్తే చేసిన పాపాలు పోయి మంచి జరుగుతుందని భక్తులు భావించడం విశేషం. అప్పటి వరకు వున్న ఉపవాస దీక్షను విరమించడం భక్తులు అనవాయితీ.అయితే ఈ జాతరలో రైతులకు ఈ ఎద్దుల పరుష ప్రత్యేక ఆకర్షణ. కర్ణాటకలోని తుముకూరు జిల్లాలో అతి పెద్ద ఎద్దుల పరుష ఇక్కడ జరుగుతుంది. ఇక్కడకు తుముకూరు జిల్లా, ఆంధ్ర రాష్ట్రంలోని అనంతపురం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ఎద్దులు చేరుకుని దాదాపు 10 రోజులపాటు ఎద్దుల అమ్మకాలు, కొనుగోలు జరుగుతాయి. అంత్య సుబ్రహ్మణ్యం పేరుతో వెలసిన ఈ స్వామి ఆలయానికి విశిష్ట ఖ్యాతి నెలకొనివుంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని భక్తుల పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతోంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# ఉత్తమ ప్రిన్సిపల్ గా అవార్డు అందుకున్న ఎం ,కృష్ణమూర్తి



**కుందుర్పి, ఆగస్టు, 18, జనసముద్రం న్యూస్:**
మండల పరిధిలోని బసాపురం గ్రామానికి చెందిన ఎం, కృష్ణమూర్తి శనివారం 79వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అనంతపురం పోలీస్ రెడ్ గ్రౌండ్లో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, పయ్యావుల కేశవ్ చేతులు మీదుగా ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఉత్తమ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా కృష్ణమూర్తి అవార్డు అందుకున్నారు కాగా ప్రిన్సిపల్ కృష్ణమూర్తిగా మాట్లాడుతూ. క్రమశిక్షణ అంకితభావంతో బాధ్యతగా పని చేసినందుకు గాను ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అవార్డు ప్రకటించినందుకు ప్రభుత్వానికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. మంత్రికి, జిల్లా కలెక్టర్ లుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఒంగోలులో సిపిఐ 28వ మహాసభలు-పిలుపునిచ్చిన జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ.

**కొయ్యూరుజన సముద్రం న్యూస్.ఆగస్టు తేది 18**
ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు ఒంగోలులో జరగనున్న సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలకు బాధిత,పీడిత జనులు పెద్ద ఎత్తున తరలిరావాలని అల్లూరి జిల్లా సీపీఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులకు,వ్యవసాయ కార్మికులకు,కౌలు రైతులకు నెలకు 10,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలనే నినాదంతో, పీడిత జన పక్షం కోసం ఎరుపెక్కిన వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఈ మహాసభలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# రెండవ రోజు కొనసాగిన భక్తిశ్రద్ధలతో కృష్ణ జన్మ దిన వేడుకలు.

- కదరంరం పల్లెలో ఘనంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు.....



**కుందుర్పి, ఆగస్టు 18, జనసముద్రం:**
మండలంలోని కదరంపల్లి గ్రామంలో శనివారం కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా. ఆ గ్రామ యాదవ సోదరులు శ్రీకృష్ణ జన్మాష్టమిని అత్యంత ఘనంగా జరుపుకున్నారు రెండో రోజు వేడుకలను. అదేవిధంగా నేటి నుంచి ఆది, సోమవారం ,వరకు మూడు రోజులు పాటు పర్వదినాన్ని సందర్భంగా శ్రీకృష్ణ పరమాత్మ ఘనంగా పూజలు జరుపుకుంటామని ఆ శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఉన్నారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను విశేషంగా చఃపర్లను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, జి, ఈ ,ముత్తప్ప, మల్లప్ప, బొజ్జప్ప ,గోపాల్ ,హనుమంతు, రాయుడు శ్రీనివాసులు వీరేష్ ఈ, రేష ,యాదవ సోదరులు,సోదరీమణులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు మేడా శంకర్ గారు

**జలసముద్రం న్యూస్ సత్యసాయి జిల్లా కదిరి తాలూకా ఆగస్టు 18**
తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి హరిజన వాడలో ఉన్న బోడెప్ప కుమార్తె అనారోగ్యంతో అనంతపురం హాస్పటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలిసి వారికి 10000/- పది వేల రూపాయలు ఆర్థిక సహాయం టీడీపీ గ్రామ కమిటీ ద్వారా మేడ శంకర్ గారు అందచేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు .వెంకటనారాయణ, బూత్ కమిటీ సభ్యులు . రమణ, నారాయణ, ముసలప్ప, వేమయ్య, రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి దాత.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి హైదరాబాద్ వాస్తవ్యులు పోతిన ప్రకాష్ 1,01,116/- రూపాయలు శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళముగా ఆదివారం నాడు శ్రీ స్వామివారి దేవస్థానం సూపర్నెంట్ హైగ్రీవ కి అందజేశారు. అనంతరం దేవస్థానం పండితులు దాతల పేర్లు పై ప్రత్యేక పూజలు జరిపారు. తీర్థ ప్రసాదాలు తో పాటు ఆశీర్వచనం అందించారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి దాత.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విశాఖపట్నం వాస్తవ్యులు కాశిన వెంకటేశ్వరరావు 1,00,116/- రూపాయలు శాశ్వతం అన్నదాన ట్రస్ట్ కి విరాళముగా ఆదివారం నాడు శ్రీ స్వామి వారి దేవస్థానం ఏఈఓ నటరాజ్ కి అందజేశారు .అనంతరం దేవస్థానం పండితులు దాతల పేర్లు పై ప్రత్యేక పూజలు జరిపారు. తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి దాత.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి వేగవరం వాస్తవ్యులు. ఎన్. వి. వి.ఎన్. ఎస్ కృష్ణమోహన్ 2,25,116/- రూపాయలు ఇండియన్ బ్యాంక్ ఏలూరు బ్రాంచ్ చెక్ ద్వారా శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళముగా ఆదివారం నాడు శ్రీ స్వామివారి దేవస్థానం ఏఈఓ నటరాజ్ కి అందజేశారు .అనంతరం దేవస్థానం పండితులు దాతల పేర్లపై ప్రత్యేక పూజలు జరిపారు. తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించారు.



# విశాఖలో ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు,,

- ఫుట్ పాత్ లకు కన్నాలు లేకపోవడం తో జలమయం అవుతున్న మెయిన్ రోడ్లు,,
- చెరువులు ను తలపిస్తున్నా వీధులు,
- దుర్భరంగ మారుతున్న విశాఖ పాత నగరం,,

జనసముద్రంన్యూస్, విశాఖపట్నం, ఆగస్టు 18
శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వలన విశాఖ లో పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది,,ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వలన విశాఖ నగర ప్రజలు ఆందోళన చెందుతున్నారు,ఎడతెరిపి లేకుండా





కురుస్తున్న వర్షాలు వలన విశాఖ నగర పరిస్థితి ఎలావున్నా విశాఖ పాత నగరంలో పరిస్థితి అస్త వ్యస్తంగా మారింది,జగదంబ నుంచి టౌన్ కొత్త రోడ్డు ప్రాంతం వరకు పుట్పాత్ లకు నీళ్ళు పోవడానికి కన్నాలు లేకపోవడం ఎక్కడికక్కడ వర్షపు నీళ్ళు మెయిన్ రోడ్డులు పై నిలిచిపోయింది,, టౌన్ మెయిన్ రోడ్డు,స్టేడియం రోడ్డు,ఆర్ ఆర్ ఎం ఆర్ రోడ్డు ,ఎలాం పేట మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాలు ఎక్కడికక్కడ నీళ్లు నిలిచిపోవడం తో చెరువుల్ని తలపించాయి,,గంగుల గెడ్డ ఎర్రి గెడ్డ ఉప్పొంగి ప్రవహిస్తూ ఉండడంతో కొబ్బరి తోట జ్ఞానపురం ప్రాంతాలు వర్షం కురిసినప్పుడల్లా నీటిలో మునిగిపోయాయి,, చవులమదము ప్రాంతం నీటిలో మునిగిపోవడం తో వాహాల రాకపోకలు కు త్రివ్ర అంతరాయం ఏర్పడింది,,ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు పట్ల ప్రజలు అంటూ వ్యాధులు ప్రబల కుండా అప్రమత్తం గా ఉండలని ప్రభుత్వ వైద్య శాఖ అధికారులు చెబుతున్నారు,,

# వేముల మరియు అగుడూరి వారి పెళ్లి కి వచ్చి వధూవరులను ఆశీర్వదించిన మంత్రి మండిపల్లి

రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 18
రాయచోటి టౌన్ సుండుపల్లి రోడ్డు నారాయణ కళ్యాణ మండపంలో జరిగిన వేముల మరియు అగుదురి వారి పెళ్లికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలం చాకిబండ గ్రామం చెరువు కింద కీర్తిశేషులు వేముల బాలచంద్ర బాలచంద్ర, గిరిజ కుమార్తె చందన రష్మీ , చక్రా పేట మండలం పూల శెట్టి వారి పల్లె వాస్తవ్యులు అగుడూరి రామాంజనేయులు, లలిత కుమారుడు లోకేశ్వర్ పెళ్లి కి గంట వెంకటకృష్ణ ఆహ్వానం మేరకు రాయచోటి నారాయణ కళ్యాణ మండపంలో జరిగిన పెళ్లికి విచ్చేసి వధూవరులను ఇద్దరినీ ఆశీర్వదించి మీ జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తున్నానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# గుడి అభివృద్ధి కొరకు ఆర్థిక సహాయం చేసిన మండిపల్లి.....

గాలివీడు జనసముద్రం ఆగస్టు 18
గోరాన్ చెరువు గ్రామం లోని బండివాండ్ల పల్లి ఎస్టి కాలనీ శ్రీ కోదండ రామ స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొని, గుడి అభివృద్ధి కొరకు "మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్" ద్వారా 50 వేలు రూపాయలు ఆలయ నిర్వాహకులకు అందించిన టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....



# మహిళల జీవితాల్లో ఆత్మగౌరవాన్ని నింపే పథకం స్త్రీ శక్తి పథకం: పగడాల, లంకా, చౌక్కా.

రాజుపాలెం:)(జన సముద్రం)
స్త్రీ శక్తి... ఇది కేవలం ఆర్థిక భారాన్ని తగ్గించే పథకమే కాదు, మహిళల జీవితాల్లో ఆత్మగౌరవాన్ని నింపే పథకం అని మాజీ మండల ప్రధాన కార్యదర్శులు పగడాల శ్రీనివాసరావు, లంకా వీరయ్య మరియు సీనియర్ నాయకులు చౌక్కా మల్లికార్జున రావు అన్నారు. స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం గ్రాండ్ సక్సెస్ అయ్యిందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో మహిళల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిందని వారు తెలిపారు. గడిచిన 60 గంటల్లో ఆర్టీసీ బస్సుల్లో 16 లక్షల మందికి పైగా ఉచితంగా మహిళలు ప్రయాణించారని తెలియజేశారు. పథకం



తొలిరోజు ఉచిత బస్సు ప్రయాణాలతో రూ.5 కోట్ల మేర మన రాష్ట్రంలో మహిళలు ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళా ప్రయాణికుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఘాట్ రూట్లలోనూ ఉచిత ప్రయాణానికి అనుమతించాలని సీఎం చంద్రబాబు ఆదేశించించడం శుభపరిణామం అని పేర్కొన్నారు. రద్దీని దృష్టిలో పెట్టుకుని ఘాట్ రూట్లలో ఉచిత ప్రయాణానికి గతంలో అనుమతించని ఆర్టీసీ సీఎం చంద్రబాబు గారి ఆదేశాల మేరకు ఘాట్ రూట్లోనూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఈ మేరకు తమ మండలంలోని మహిళలంతా సిఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ మా ప్రియతమ నాయకులు మాజీ మంత్రి వర్యులు స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు.

# శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట మరియు కళ్యాణోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి .

- పెడబల్లివాండ్లపల్లి గ్రామస్తులకు శాశ్వతంగా తాగునీటి సమస్య తీర్చిన మంత్రి

బిరామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు 18
ఆదివారం రోజు ఉదయం మండలంలోని హసనాపురం గ్రామం పెడబల్లివాండ్లపల్లెలో నూతనంగా వెలిసినటు వంటి శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .. ఈ సందర్భంగా అక్కడ గ్రామస్తులకు శాశ్వత తాగునీటి బోర్ ను ప్రారంభించి, తర్వాత గ్రామంలోనీ పలువురు కార్యకర్తలు అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఇల్లకు వెళ్లి పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డికి ఘనంగా సన్మానం

ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్, ఆగస్టు 17:
ఒంటిమిట్ట మండలానికి నూతనజడ్పీటీసీ గా ఎన్నికైన అద్దలూరు. ముద్దు కృష్ణారెడ్డినినరవకాటిపల్లి అరుంధతి కాలనీ ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారునరవకాటిపల్లి గ్రామం, అరుంధతికాలనీ తెలుగుదేశం నాయకులు, మాజీ ఉప సర్పంచ్ బి. నాగరాజు,



మండలతెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఎస్. గఫార్ రహిమాన్, నరవకాటిపల్లి గ్రామకమిటీ వైస్ ప్రెసిడెంట్ యం. రవిశంకర్,మాజీ ఎంపీటీసీ వి. నరసింహ,ఎస్సి సెల్ సభ్యులు వి. వెంకటసుబ్బయ్య, యం. పెద్ద సుబ్బయ్య, యం. వెంకటయ్య,కలసి వారు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. వారితో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో నరవకాటిపల్లి గ్రామం లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధికి అడ్డులేదు.. సంక్షేమానికి తిరుగులేదు... మంత్రి మండిపల్లి...

చిన్నమండెం జనసముద్రం న్యూస్ ఆగస్టు 18
ఆదివారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.అలాగే ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు..



# తవణం పల్లె ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏపీడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం

- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న పాత్రికేయులు

జన సముద్రం తవణంపల్లి ఆగస్టు 18
ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భవ దినోత్సవం ను చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం కేంద్రంలో ప్రెస్ క్లబ్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది .. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నందు కేక్ కట్ చేసి పాత్రికేయులు సంబరాలు చేసుకున్నారు ... ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే యం.అశోక్ కుమార్




ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు... ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అశోక్ కుమార్ ,తవణంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జగన్నాథం లు కేక్ కట్ చేసి పాత్రికేయులకు పంచిపెట్టారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు నిరంతరం పాత్రికేయల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని పోరాటం చేస్తున్నదని గుర్తు చేశారు.. యూనియన్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి జర్నలిస్టుల సమస్యలను పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో తవణంపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సిద్దయ్య , మురుగ ,ప్రధాన కార్యదర్శి అనంత కుమార్, ట్రెజరర్ జీవన్ కుమార్ రెడ్డి ,జాయింట్ సెక్రెటరీ రామకుమార్ , సభ్యులు గజేంద్ర పాత్రికేయులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే- అద్వాన్న స్థితిలోచెంచు గారి పల్లె రోడ్డు

ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, ఆగస్టు 17:
ఒంటిమిట్ట మండలంలో ఒంటిమిట్ట పంచాయతీ చెంచు గారి పల్లెలో ప్రధాన సిమెంట్ రోడ్డు అద్వాన్న స్థితికి చేరుకుంది దీంతో చిన్న వర్షం కురిసిన రోడ్డు మోకాలి లోతు గుంతలతో చెరువును తలపిస్తుంది చినుకు పడితే రోడ్డు బురదమయంగా మారి ప్రజలు నడవడానికి సైతం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికార తీసుకొని కనీసం కంకర చిప్స్ కానీ మొరం మట్టి గాని రోడ్డుపై తోలి రోడ్డును బాగు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు రోడ్డు విషయంపై పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ను వివరణ కోరగా చెంచు గారి పల్లెలో సిమెంట్ రోడ్డు మంజూరు అయిందని త్వరలో వేస్తామని తెలిపారు



# మాచర్ల లో విజయవంతమైన భారీ ట్రాక్టర్ ర్యాలీ

జనసముద్రంన్యూస్, ఆగష్టు 17, మాచర్ల
" అన్నదాత సుఖీభవ " పథకాన్ని విజయవంతగా అమలు చేసిన సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి న్నారా చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మాచర్ల పట్టణం లోని శ్రీశైలం రోడ్డులో గల శ్రీ పెద్దాంజనేయ స్వామి వారి దేవస్థానం వద్ద నుంచి గుంటూరు రోడ్ లో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు నిర్వహించిన భారీ ట్రాక్టర్ ర్యాలీ విజయవంతమైంది. ఈ ర్యాలీలో నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని, రైతులతో కలిసి ట్రాక్టర్ నడిపి, సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ట్రాక్టర్ ర్యాలీ ని ఇంతటి ఘనవిజయం చేసిన ప్రతి ఒక్కరికి




కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, కుర్రి



శివారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మల్లేశ్వరి మధు యాదవ్, పంగులూరు అంజయ్య, పంగులూరి పుల్లయ్య, కంభంపాటి అనిల్ కుమార్, కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ , బండ్ల శ్రీనివాసరావు, జనసేన పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య, బూసా రామాంజనేయులు, పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# 1986- 87 పూర్వ విద్యార్థుల అపూర్వ విద్యార్థుల కలయిక.

జనసముద్రం బంగారుపాళ్యం ఆగస్టు 17.
చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం గుండ్ల కట్టమంచి ప్రభుత్వ పాఠశాలలో 1986 - 87 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సుమారు 50 మంది వరకు విద్యార్థిని విద్యార్థులు కలుసుకోవడం జరిగింది. తదుపరి సరస్వతి పూజతో ప్రారంభించారు. మూడవసారి ఇలా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, పాత జ్ఞాపకాలను పంచుకుంటూ స్నేహభావంతో ఒకరికొకరు ఆప్యాయతగా పలకరించుకున్నారు. చీకూరిపల్లికు చెందిన జయరాం తోటి స్నేహితుడు సంవత్సర క్రితం చనిపోవడంతో ఇతనికి తోటి విద్యార్థిని విద్యార్థులు సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రసంగిస్తూ, తోటి స్నేహితుల కు ఎటువంటి కష్టం కలిగిన ముందుండి సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకు విందు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఇలాగే కలుసుకోవాలని వారు తెలిపారు.



# కూటమి కి బ్రహ్మరథం పడుతున్న మహిళలు గంగారావు :

(జన సముద్రం) (బెల్లంకొండ) న్యూస్ :
స్త్రీశక్తి ఉచిత బస్సు పథకానికి రాష్ట్ర మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ఆదివారం అన్నారు ఈ సందర్భంగా ఆయన బస్ కండక్టర్ అవతారమెత్తి ప్రయాణికులకు టిక్కెట్ కొట్టారు ఈ పథకం పట్ల మహిళల స్పందన ఏమిటో అడిగి తెలుసుకున్నారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని చరిత్రలో నిలిచిపోయిందని తెలిపారు రానున్న రోజుల్లో మరింత అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అందించబోతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాంబాబు, మణికంఠ, ఏసు పదం, నితీష్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు

